చిన్నకథ

శవబుక్కలు

— చందు సుబ్బారావు

సాయంత్రం ఐదుగంటలవుతూంది. ఒరిగి పోతున్న సూర్యుడు ఒక సగాన్ని చీకటి చెయ్యాలోతున్నాడు. పట్టణంలోని ముఖ్య వీధులు కలవారి సంస్థానాల్లా వెలిగి పోతున్నాయి. రాబోయే చీకటిని ఎదిరించి షంషీర్‌గా బ్రతకటానికి అన్ని ఏర్పాట్లూ సిద్ధంగా వున్నాయి. కాని వగలే చీకటి లాంటి మూల వీధిలోని - నడి రోడ్డే మురికి కాల్వలాంటి ఊరి చివరి వీధిలో పరుపగా ఇళ్ళున్నాయి. ఇళ్ళంటే గుడిసెలు - గుడిసెల వెనక భవనాలనుచూచి ఎవరన్నా ఇళ్ళనరేమోనని మనుషుల్లేరేమో ననుకుంటారని - కొందరికి భయం కలుగుతుంది.

ఆ ఇళ్ళులాంటి గుడిసెల్లో మనుషులుంటారు. గుడిసెలముందు మురికిగుంటల్లో పందులుంటాయి. అవి దొర్లుతుంటాయి. 'మనదీ ఒక బ్రతుకేనా' అ కనిపించే వాటి వలె...' అది వాళ్ళకెప్పుడూ అనిపిస్తూనే వుంటుంది. ఎప్పుడిన్నా మనుషులం కాం మనం అని అనుకుంటే - అలా అనుకునే హక్కు- ఎవడిచ్చాడని అడగటానికి - నిలదీయటానికి - నడి రోడ్డు మీద వెలగేయటానికి - ఓడించేందుకు ఎంగిలయటానికి - శాశ్వతంగా బ్రతుకునుండి వెలివేయటానికి- అనిపిస్తేపై అనేకమంది నిజమైన మనుషులొస్తుంటారు. నచ్చినవరుకు కొనుక్కొని పోతుంటారు. అది నిషణివీధి. ఆ వీధిలో అయిదు గంటలవేళ ఓకరోజు...

అరోగుడిసె కరెంటు స్తంభం కెదురుగా వుంటుంది. గుడిసెకుపక్క కాయల్లేని కొబ్బరిపొమొక్కటుంది. అదిఎదగదు తరగదు, ఎండిపోతూ వున్నట్లుంటుంది. అది అందరికీ గుర్తు.

గుడిసెలో ఒకమంచం, ఒక చెక్కపెట్టె, కంచం, చెంబు, మంచంకింధనాన. మంచం పైన దజ్జెం వుంటాయి. రాత్రిళ్ళు దణ్ణం ఈడదీస్తారు, చావ వేసుకుని ముసలమ్మ ఐయిట కాపలా కాస్తుంటుంది.

కావలా అంటే కుక్కకావలా అనే. ఆ ముసలమ్మ మంచంమీద మూలుగుతున్న రత్తాల్నివుద్దేశించి"ఇందాకటినుంచిసూత్తుండా అపిల్ల తీరు- ఆవరతానపొద్దుగూకి దీకటోలె కొత్త వుంది. లేచి ముకం కడుక్కొని నోకు చేసుకోమని పెబుతావుంటే ఏమన్నా అచ్చి ముందనుకున్నావా—" ముసిల్ది చీపురుతో ఇల్లూడుస్తూంది.

"అబ్బ- నేనియ్యాళ లేవను- యీదిలో కెల్లనే వెల్లను- నా వంటో బాగుండలా —" మంటంలో రత్తి...

"ఎట్టా—దొరసానమ్మకి యేలు మీద గోడు మొలిచింది. ఏడుగొన్నొక్క డాకటీర్లను ఎదురేగి తీసుకొత్తా కూస్తుండు. కాత్తింత ఒంటో నల్లగా వుందంట-ఎగనాం బెట్టి మా రాజీలాగ పట్టెమంద మెక్కింది"

లే-లేవ్వేం :

"అమ్మా-నేను లేవలేను"

"అద్దా మాటే వద్దన్నా-ఏరి నొప్పికి. కాలినొప్పికి ఎగనాం బెడితే ఎట్టా పాగుద్దే. నీ అమ్మమొగుడు సంపాయించి లేటంలా-దొరసాని కాన - పొద్దుట్నించి మంచిగా నెవుతుండా-ఏమున్నాయంటేనా-

నిన్నట్లా జోరున వరసం-మొన్నటిదాకా ఏమారాజా వున్నాం కట్టుకున్నాడో మణీర రాకుండా పొయ్యేడు. బంగారంలాంటి పిల్లలున్న యీదిలో పెద్ద రోగాలున్నాయనిసెప్పి యాళ్ళ నోట్లో మట్టిగొట్టడానికి ఆడికి నోరెట్టా వచ్చిందో-ఎందుకు రాదూ యిట్టా చెణం చెణం మూలిగే ముండలుంటే. ఏరోగమయినా వుండదంటాడు. లేచ్యేవే - మాదర్చేదుకాన—"

"అమ్మా- బతుక్కినుకంలేదు - పీ" అని ఏడుస్తూ పైకిలేచింది రత్తి.

'ఇదిగోడువ్వేన-దియ్యచిక్కు-అదేంచినీళ్ళ కుండఎత్తుకుని బయటకు పోయింది ముసిల్ది పోతూపోతూ..."పుత్తన్నాకఅరోజుఈరోజూ అనకండా చెమపడాల. కాలినొప్పి ఏలినొప్పి వనిబేరంరోజుల్లో నాగాలెటుకుంటె ఎట్టా గదు సుద్దీచునమేంమారాజులమా- సంసారులమా - మేమూ చేసాంగాని ఇంతసోద్దె మెరగవమ్మా' అని చెక్కంగేటు తోసుకుని బయటకు పోయింది.

రత్తిలేది లేని ఉత్సాహంతో తెడె విన్పుకుంది. డబ్బాలో వాసనపొడి అయిపోయింది. కొనమంటే ముసిల్ది కొనదు. ఈ చీర కన్నీ చినుగులు. దీంతో అందరితోపాటు వీధిలో నుంచోవాలంటే దానికి మనస్సు చివుక్కుమంటుంది.

పక్కింటికనకం రెండు నైలాను చీరలు కొనుక్కుంది నెకండుహేండు కొట్టల్లో. తను కొనుక్కోవాలని దాచుకుంటే ముసిల్ది మాయంచేసి హోటల్లో స్వీటు తెప్పించుకుని సాటుమాటుగా తింది. తన చేతిలో కాస్తపెట్టి పక్కింటోళ్ళు పెట్టారని చెప్పింది. ఎవవ జలమ సంపాయించినా సుకంలేదు. అనుకుంటుండగా చిమ్ముడుగేటు తోసుకునిలోపలి కొచ్చేడుచిన్నోడు కనకం తమ్ముడు పదేళ్ళుంటాయి.

'ఏందప్పా - అట్టావున్నావ్-'

'రా రానిన్నోడు - కూకో - ఒంటో బాగోలేదురా - జొరం వొచ్చింది-'

'అయ్యాల యాది మానెయ్యకపొయ్యా'

'మత్తవూరుకోలేదురా - కేక వేసింది. పోస్టు అప్పా - బజాయెత్తిండా పిట్ట కాపీ తెచ్చి పెడతా -

'ఒరె నిన్నోడా-నీఅప్ప కెవరన్నాఒచ్చారా- 'ఒచ్చారప్పా ఎవరో-నన్నుకాఫీ తెమ్మంది...

'ఎంతంట -'

'ఏమో తెల్దు - వత్తా - నువ్వు రోడ్డు మీది నిలబడవే - మీ అత్తకు తెలవకుండ తాగుదివిగాని -'

'అలాగే లేర నిన్నోడ - ఎల్లు - (వెళ్ళిపోయాడు.)

'నాకూ ఒక తమ్ముడుంటే' అనుకుంది రత్తి 'నేనూ మనిషినై పుడితే'అనుకున్నంతగా అనందపడింది. అలోచనలోనే ముసిల్ది నీళ్ళకుండ తెచ్చింది.

"ఊఁ తెవిలిరా బైటికి. గుడిసె కదలనే. అమ్మ పిల్లా! మంచముంటే నీల్లాడతానంటది మొనగత్తె. రావేమే-

'అబ్బ- ఒత్తన్లే. ఎందా అరుపులు' లేచి నిలబడగానే కళ్లు తిరిగాయి రత్తికి. నరాలు పీకుతున్నాయి. తల్లో ఏవో కదులుతున్నట్లుంది. ఆకలి వెయ్యటంలేదు చేతులు తిమ్మిరెక్కుతున్నట్లనిపిస్తూంది.

కాళ్ళు యీడుస్తూ గేటు దగ్గర కెళ్ళింది.

బాగా చీకటి పడింది

ముసిల్ది దాసమీద చతికిలబడింది. రోడ్డు మీద మనిషి చూపు కానటంలేదు. నిన్నోడు కాఫీతోవచ్చి ఒదిగి. ఒదిగి కప్పును రత్తి చేతి కందించాడు.

'జాగ్రత్తే మీ అత్త సూత్తది' అన్నాడు నిన్నోడు.

'ఎవరా మనిషి?' ముసల్ది చూణ్ణే చూసింది.

'నిన్నోడు...' అంది రత్తి.

"ఆడెందుకాడ - ఎల్లమను" - కసిరింది. నిన్నోడు కాఫీకప్పు చేతికిచ్చి తప్పుకున్నాడు. రత్తి భయపడుతూ కప్పు నోటిదగ్గరకు తీసుకుంది.

తుళంమీద చేయివడింది కాఫీ వేడికి నాలిక్కాలింది. ఉలిక్కి పడింది. చేతిలో కప్పుతూరి రాతిమీద పడింది. వెనుదిరిగి చూచేసరికి మనిషి మాటల్లేకుండా మనిషి మీద చెయ్యివేసి శరీరాన్ని స్పృశిస్తున్నాడు.

"ఎవరదీ..." ముసిల్ది.

"ఎవరో... నెప్పటంలేదు..."

"ఏం తంటం..."

"నెప్పటంలేదూ"

ఆ మనిషి గేటుతోసుకు లోపలికొచ్చాడు

"ఎందే... గొణుగుతున్నావ్..."

అన్నాడు ముసిల్దాన్ని చూసి...

"బాబ్బాబు - జవానుబాబా- యియ్యాలకాదు బాబు దాని ఒంట్లో బాగుండలేదు మూలుగుతావుంది - రేపొద్దువుగానిబాబూ—

"వా.నోయ్యయ్- ఒక్కుపగలతంతాను" -

"కానిస్టేబ్బాబు - దానొంట్లో పునులయ్యిన్నాడు పిలుత్తాను - యియ్యాళ పొదుకు, కూటిగింజలు కోసరం నింబెట్టినా - నాయి నగదు- బాబుగదు."

"ఏందే ఒట్టు పొగరెక్కిందా-తన్నేనంటే నేలక్కరుసు తుంటావు-వాగక కూసుండాడ- రమ్మననే దాన్ని.....

రత్తినడిచొచ్చింది. గూడిసెలోకి లాక్కుపోయాడు.

ఆకాశంలో నల్లటిమబ్బు కడుపులోద్వని- ముఖంలో మెరుపులు-నన్నగా చినుకులు - వాయువు విచ్చలవిడిగా సంచరించింది. పెచ్చరిల్లి పోయింది.

లక్ష నక్షత్రాలు మాటలు చెప్పాయి.

కోటి జలపాతాలు ఘోషలు పెట్టాయి. రత్తి మూర్ఛింది. 'అమ్మా-' అంది. బయటున్న ముసిల్ది - 'అమ్మా- ఏడుండే మ్మా నీ అమ్మ - అమ్మనయితే నిన్నియ్యాల అంవుదునా- ఒంట్లో బాగుండలేదంది. పిచ్చిముండ. బలవంతాన పంపిన్నా - నా నోరు పడిపోను- ఊరుకున్నానుగాదు -'

ఎలుగుంటి నోట్లో ఎట్టినా - ఈడి జిమ్మడ - ఈడి పెళ్లాం తాడు పట్టుకొని తెంప ఇట్టాంబొళ్ళు ఆడికిలేదూ - అడ్డమైన రిచ్చాలోళ్ళు, సైకిళ్ళోళ్ళ నోళ్ళుకొట్టి తెచ్చి పెట్టిన డబ్బులాంటాయిగా - ఆ డబ్బులు తగెయ్యకపోడిదూ - తళ్ళకు పెద్ద రోగం పుట్ట - ఒళ్ళమ్ముకునే ముండలంటే అంత తేలికై పోట్టోళ్ళకు, పెద్దోడి ముందు సేతులు నరిపే ఎదవలు - ఈళ్ళ మీద అధికారం సూపెడతారు. ఈళ్ళ పాపం పండకపోద్దా - ఈళ్ళు కన్నోళ్ళు యిట్టా అవపోతారా...'

రత్తి మూర్ఛింది. ముసిల్ది కళ్ళొత్తుకుంది.

బయటకొచ్చిన మానవుడు మనిషి రక్తం త్రాగిన వాసనలు కక్కేడు,

"బాబ్బాబు... డబ్బులు ..." అంది ముసిల్ది.

"వా...నోయ్యయ్...ఎవదనుకున్నావో... గుడిసెలు పీకి పారేయగలను..." అనుకుంటూ విదిలించుకుని వెళ్ళిపోయాడు

లోఎల జీవచ్ఛవం సొమ్మసిల్లి నిద్రపోతూంది.

ప్రకృతి మేలుకుని మోష పెడుతూంది

గ్రంథ సమీక్ష

నౌకాగమనం

—పోల్కంపల్లి శాంతాదేవి

ఎమెస్కో పాకెట్‌బుక్, వెల: రు. 2.

సాంప్రదాయిక జీవితంలో స్వతంత్రత కోరుకుండి స్త్రీ. ఆ స్వాతంత్ర్యం ఆమెకు దక్కకుండా చేస్తుంటాడు పురుషుడు కొన్ని తరాలుగా మన సమాజంలోని సమస్య యిది.

అభిమానవతి అయినఆడది భర్తతో తెగతెంపులు చేసుకుని బయటకు వచ్చేస్తుంది. తెగింపు చేయలేని స్త్రీ 'ఈ అన్యకింత' అనుకుని కుమిలిపోతుంది. కొందరికాలా సంసారం నరకం చేసుకుంటుంది.

సత్యభామ అభిమానవతి. భర్త జగన్మోహన్ ఆమెను గుప్పెట్లో పెట్టుకోవాలనుకున్నాడు. బి. ఏ, చదివిన భామ గుప్పెట్లో యిమడలేదు. పళ్ళు హూనమయి చాకిరీచేసినా భర్తనించి సానుభూతి రాకపోవటం, పైగా అడదిగొడ్డు లావని చెయ్యటానికే పుట్టిందనటం భాను సహించలేకపోయింది.

సరదాకో. కాలక్షేపానికో - కాకపోతే పేజీజీళ్ళకి దన్నీళ్ల తోడవుతాయనో ఉద్యోగం చేస్తానంటే ఒప్పుకోకపోవడం భామకి నచ్చలేదు.

వరాయి మగాడితో మాట్లాడటంకూడా భర్త నేరంగా ఎంచటం భామకి కంటకంగా తోచింది.

కాలు బయటపెట్టింది. కన్న బిడ్డతో సహా పుట్టింటివాడు గెంటేశాడు.

స్నేహితురాలి ప్రోత్సాహంతో లాయరై తన కాళ్ళమీద తను నిలబడింది.

జగన్మోహన్ కాళ్ళదగ్గరకు వచ్చాడు.

ఇదీ నౌకాగమనం కథ.

భామమీద సానుభూతి వచ్చేట్టు చిత్రించడం రచయిత్రి బాధ్యత. అలాచేస్తే నవలా రచన ప్రయోజనం నెరవేరినట్టే.

కాని అకారణంగా చూచుగారిమీద ద్వేషం- మొలిన భర్తతరవు బందుపులుంటే చిరాకు ప్రదర్శించటం భామ పాత్రకి ఉదాత్తత నివ్వలేదు.

"సినిమాలో లాగ నీతో వచ్చేస్తా ననుకున్నావా" అన్న భామ కాసేపాగి సినిమాలో లాగే తన జీవితాని కర్థం ఎమిటన్నట్లు భర్త వెంట వెళ్ళిపోయింది.

భార్యాభర్తల చిరిపి కజ్జాలు కజ్జాలే: వాటి కోసం విడిపోవటాలు, తిట్టుకోవటాలు అనవసరం.

స్వతంత్రత - హక్కులు అన్నవి వ్యక్తి మీద ఆధారపడి వుంటాయి.

ఇద్దరూ ఒకమాటకువచ్చినప్పుడే గృహిణి ఉద్యోగం చెయ్యటం జరుగుతుంది. ఉద్యోగం చెయ్యటం అనే 'ప్రివిలేజ్' మీద చిరాకు లివ్వమని రచయిత్రులు ఉద్బోధించడం అన్యాయం.

భార్యాభర్తల కజ్జాలకి ముప్పాళ రంగనాయకమ్మగారి 'స్వీట్‌హోమ్' పుల్‌స్టాప్ పెట్టిస్తుంది. రచయిత చెప్పదగిన 'రెమిడీ' అదే

నౌకా గమనంలో కథా గమనం బావుంది. పన్నివేశాల చిత్రణ బావుంది. భామ పాత్ర పరిపుష్టంగా వుంది.

—సకల

స్వీకారం

ఆకలిచావులు

కొడాలి గోపాలరావు (నాటిక)
42 పేజీలు : రు. 1.50.

* * *

చితికిన సంసారం

(ఏకాంక నాటిక)
కారెపు అప్పలస్వామి
42 పేజీలు : రు. 1.50.

* * *

అభిమన్య

(ఏకపాత్రాభినయ నాటికలు)
నాగశ్రీ
వెల : రు 0.75.

* * *

ఇంద్రజిత్

(ఏకపాత్రాభినయ నాటికలు)
నాగశ్రీ
వెల : 0.75

పై నాలుగు పుస్తకాలకు :
ఉదయ సాహితీ పబ్లికేషన్స్,
మహంతీపురం, విజయవాడ-1

* * *

జ్వాల (నాటిక)

కప్పగంతుల మల్లికార్జునరావు
88 పేజీలు : వెల: రు 2.50
అరుణా పబ్లిషింగ్‌హౌస్
ఏలూరు రోడ్డు, విజయవాడ - 2

జీవనసంధ్య

(నాటిక)
స్వర్ణరాజ హనుమంతరావు
వెల : రు. 1.50
కారదా సాహితీ సంపత్
కృష్ణ లంక, విజయవాడ - 2,
బాన్కరపురం, మచిలీపట్నం.

సందేశం

—దినకర్

వెలుగు లొలికే ఎర్రజెండా
పరచుకొన్నది నింగినిండా
వర్గరహిత సమాజమను-నవ
స్వర్గమును వెలయించగా
సామ్యవాదమె ప్రజామోదము
సామ్యవాదమె సవ్యవేదము
సవ్యవేదములోని సారము
సమానత్వం ఒక్కటే
ధనంకోసం జనంచేసే
కుటిల కృత్యము లంతరించగ
మనిషి మనిషికి నడుమ మమతల
తేనెసోనలు కురియగా
గతంకోసం మతంకోసం
కలలుకంటూ పలవరించే
మూర్ఖమనుజుల కనులు తెరిచే
జ్ఞానకాంతి రహించగా
దానవత్వం మాసిపోయే
మానవత్వం పల్లవించే
ఆగతానికి స్వాగతం విని
పించువారికి అండగా
వెలుగు లొలికే ఎర్రజెండా
పరచుకొన్నది నింగినిండా
వర్గరహిత సమాజమను-నవ
స్వర్గమును వెలయించగా

మొండికెత్తిందాన్ని..

అది క్రీ॥ పూ॥ కాలం అంటే అతీ క్రీ యుగం. రోమ యావత్తూ మంటల్లో తగలడి పోతోంటే, నీరో చక్రవర్తి పిడేల్ వాయించుకుంటున్నాడు. నీరో చక్రవర్తి గొప్ప కళాపిపాసి. స్వయంగా ఉత్తమ కళాభిజ్ఞుడు. పైపెచ్చు అది అట్రోకసీ యుగం. అందుకని, ఒక వక్క రోమ్ దగ్గమై పోతున్నా, పిడేల్ వాయించకుండా వుండలేక పోయాడు నీరో. కాబట్టి ఒక విధంగా ఆయన క్షంతవ్యుడే.

కానీ, రాష్ట్రంలోని నాలుగున్నర లక్షల మంది ఉద్యోగులు చూపో- బతుకో తేల్చుకొనడానికి- అయ్యా బతకలేక చస్తున్నాం- కాస్త జీతాలు హెచ్చించండి అంటూ విజ్ఞప్తి చేస్తూ 24 రోజుల్నించీ సమ్మె చేస్తోంటే- వారి కోర్కెల్ల పట్ల మొండికెత్తి కూచున్న మన శ్రీమాన్ బ్రహ్మానందరెడ్డి గారు ఏ విధంగా చూచినా క్షమార్హులు కాదని పిస్తుంది.

మొండికెత్తిం దాన్ని మొగుడేం చేస్తాడు? అన్నట్లు పాపం ఈ ఉద్యోగులు ముఖ్యమంత్రినేం కదలింపలేక పోతున్నారు.

వాట్యే వండర్!

జీతాలు ఇంకా నాలుగురోజులాగ్గాని చేతికందవు. చేతిలో బొత్తిగా డబ్బుల్లేవు బొత్తిగా డబ్బుల్లేకపోతే చేతులు, కాళ్ళు నరికి పడేసినట్లు, ఈసిరాడకుండా ముక్కు పట్టుకున్నట్లు, ఈత రానివాడు నీళ్ళల్లో పడ్డట్లు, ఉంటుంది మనసు.

కేవలం వస్తు మారకంకోసం పుట్టిన ఈ "డబ్బు" ఎంత పెద్ద పాత్ర నిర్వహిస్తోంది! మనం డబ్బును పుట్టించింది ఒకందుకైతే - అది సవాలక్ష అనుచితమైన అవాంఛనీయమైన పనులుచేస్తోంది.-వాట్ యే వండర్ !

ఉద్యోగంమీద, నిరుద్యోగంమీద, ఖర్చు మీద, ఉత్పత్తిమీద, అధిక జనాభా మీద ఇంకా అనేకానేక సమస్యలమీద ఈ యూనివర్శిటీలవాళ్ళు థీసిస్ రాయిస్తున్నారు కాని, 'డబ్బు పాత్ర' మీద మాత్రం ఇండియన్ యూనివర్శిటీస్ ఎవరిచేతా థీసిస్ రాయించినట్టు దాఖలాల్లేవు.

తప్పొప్పులు

ఇవ్వాళ (తెలుగు లెక్చెరర్) మిత్రుడు చె, ర కనబడ్డాడు అయిన్ను క్లాసులో పిల్లలు బొత్తిగా కేర్ చెయ్యరంట! తెలుగు పాఠం చెప్తోంటే అల్లరి చేస్తారట. ఇంగ్లీష్ తెలుగు లెక్చెరర్ని పిల్లలుఏలా కేర్ చేస్తారు? కోటి లెక్చెరర్లే ఆఁ అంటే ఊఁ అంటే ఏ మిల్టన్‌నో, ఏ షేక్స్పియర్‌నో కోట్ చేస్తాడు కప్పు-నన్నయ్యనీ, తిక్కనని, మరోహర్షీ మరోహర్షీ గూర్చి భస్తే ఉటంకించడుకదా! లెక్చెరర్ల గుణాన్నే పిల్లలూ పుణికి పుచ్చుకుంటారు. స్వభాషా దురభిమానం ఎంత తప్పో. ఎంత ప్రమాదమో స్వదాషాభిమానం లోపించడం కూడా అంతే తప్పు; అంతే ప్రమాదమూ.

పైథాగరస్

(క్రీ. పూ. 582-)

గణిత శాస్త్రంలో "పైథాగరస్" సిద్ధాంతానికున్నంత ప్రాముఖ్యత మరిదేనికీ లేదను కొంటాను. గణిత శాస్త్రంలో ఏ మాత్రం పరిచయ మున్నవారయినా యీ సిద్ధాంతం గురించి తప్పకుండా తెలుసుకొని వుంటారు. తరిచిచూస్తే యీ సిద్ధాంతం మొట్టమొదటిసారిగా "ఈజిప్టు" దేశీయులచే వుపయోగించబడిందని తెలుస్తుంది వారు యీ సిద్ధాంతాన్ని నమ్మి ఎటువంటి నిరూపణా (ప్రూఫ్) లేకుండా వుపయోగించారు. మొట్టమొదటిసారిగా యీ సిద్ధాంతానికి నిరూపణ యిచ్చినందుకు పైథాగరస్‌కు ప్రతీవారూ ఎంతగానో ఋణపడి వున్నారు.

గణితశాస్త్రానికి పునాది అయిన "పైథాగరస్ సిద్ధాంతం" సారాంశంయిది. ఒకలంబకోణత్రిభుజంలో చిన్నభుజాలు రెండింటి మీద నిర్మించిన చతురస్రాలవైశాల్యాలయొక్క మొత్తం పెద్దభుజం మీద నిర్మించిన చతురస్రంయొక్క వైశాల్యానికి సమానము.

సామాన్యంగా తీసుకొనే లంబకోణత్రిభుజం యొక్క కొలతలయిలావుంటాయి. చిన్న భుజాలలో ఒకదానిపొడవు "మూడు" యూనిట్లు, రెండవది "నాలుగు" యూనిట్లు వుంటాయి. కర్ణము లేక లంబకోణానికి ఎదురుగా వున్న భుజము యొక్క పొడవు "బదు" యూనిట్లు వుంటుంది. (ఒక యూనిట్టు ఒక అంగుళానికి గాని సెంటీమీటరుకుగాని అడుగుకుగాని దేనికైనా సమానం గావచ్చు. అయితే అన్నీ ఒకేలా వుండాలి) చిన్న భుజాలమీద 9 చతురస్రాలు, 16 చతురస్రాలు క్రమంగా వుంటాయి, కర్ణముమీదవున్న చతురములో 25 చిన్న చతురస్రాలు వుంటాయి. అంటే 9+16 25. ఇది చాలా సరదాగా వుంటుంది. పైథాగరస సిద్ధాంతాన్ని విరూపించటానికి వంద వద్దతులు వరకూ వున్నాయి.

పైథాగరస్ క్రీస్తుపూర్వము 582 లో గ్రీస్‌లో సామోస్ అనే చోట జన్మించాడు. అతని వ్యక్తిగత జీవితం గురించి తెలిసింది చాలా తక్కువ. ఈజిప్టులోని విద్యాసంస్థ లన్నిటినీ దర్శిస్తూ అతను విద్యధరాప్రాంతం గుండా ప్రయాణం సాగించాడట. క్రీస్తు పూర్వం 529 సంవత్సరంలో పైథాగరస్, పైరుబ్‌రాజు పొలిక్రేట్స్‌చేత గ్రీసుమంచి దక్షిణ ఇటలీకి పంపింపబడ్డాడు. పైథాగరస్, అతని అనుచరులూ ఒక బృందంగా తయారయ్యేరు. వారంతా గణితశాస్త్రం, మతం, తాత్వికచింతన వీటికోసం తమకుతామేఅంకితమయిపోయారు, పైథాగరస్ బృందంలోని వారంతా విప్లవాత్మకమైన భావాలు కలవారు అందుకే వారంతా రహస్యంగా తమ కార్యకలాపాలను కొనసాగించేవారు. వీరిని గురించి వ్రాయటానికి అనేకమైన సందేహాలు కల్గేయి.

ఆత్మశాశ్వతమైనదని పైథాగరస్, అతని అనుచరులూ కూడా విశ్వసించారు. ఆత్మకు చావులేదు. అది ఒకరమంది ఒకరికి తరుగుతూ అది మరలా యీ భూమిమీదకు తిరిగి వస్తూనే వుంటుంది. జంతువులకు మానవులకు మధ్య సంబంధంవుంది. ఒక మానవునిలోని ఆత్మ తిరిగి ఒక జంతువులోనికి కూడా ప్రవేశింపవచ్చు ఏ వ్యక్తయినా పవిత్రమైన జీవితాన్ని గడిపినట్లయితే అతని ఆత్మకు మోక్షం లభిస్తున్నదని పైథాగరస్ బోధించాడు. దాని ఎర్రపసానంగా నమాజసవ్యక్తిగత క్రమశిక్షణ, నిర్మలత్వము, మితాహార నియమము, అణకువ మొదలయిన వాటి ప్రాముఖ్యత పెరుగుతుంది.

పైథాగరస్ మొదటిసారిగా సూర్యుడు యీ విశ్వములో మధ్యగా వున్నాడు అనే సూచనచేశాడు. గ్రహాలయొక్క మార్గాలు గుండ్రంగా వుంటాయని అతని నమ్మిక. వాటి మార్గాలు వృత్తాకారంలోనే వుంటాయని అతను వాదించాడు. ఈ భూమి, నక్షత్రాలు; గ్రహాలు యీ విశ్వం యొక్క అన్నీ గోళాకారంలో వుంటాయని అతని వాదన. గోళం కంటే పరిపూర్ణమయిన దృఢమైన ఆకారం మరొకటి లేదని అతని అభిప్రాయం.

పైథాగరస్ బృందంలో ఖగోళ శాస్త్రజ్ఞులు, గణిత శాస్త్రవేత్తలు, వృక్షశాస్త్రం తెలిసినవాళ్ళు, శారీరక శాస్త్రజ్ఞులు అంతా వుండేవారు. వారు కంటిలోని రక్తనాళాలను, కంఠంలోని కర్ణ నాళాలను కనుగొన్నారు.

పైథాగరస్ గణితశాస్త్రాన్ని సంగీతంగా మార్చాడు. చెవికి వినసొంపుగా వుండేదే సంగీతంలోని స్వరము. కొన్ని స్వరాలు కలిసి పలికించిన వినేవారి వీనుల కింపుగా వుంటుంది, మరికొన్ని కలిసితే కర్ణ కఠోరమైన ధ్వనులు వస్తాయి ఏ ఏ తీగల మూలంగా ధ్వనులు పుడతాయో వాటిపొడవులు ఎంతెంత వుంటే ఎటువంటి శబ్దాలు పుడతాయో,ఒకదాని పొడవుకు వేరొక దాని పొడవునకు ఎటువంటి నిష్పత్తులున్నట్లయితే మృదుమధురమయిన స్వరాలు వలుకుతాయో మొదలయిన విషయాలన్నీ పైథాగరస్ కనిపెట్టాడు రెండు సమానమయిన మందంగల తీగలను తీసుకొని ఒకదానిపొడవు రెండవదానికి రెట్టింపు వుండేలా సమాంతరంగా బిగించి దీనిగించినట్లయితే వాటి మూలంగా కలిగించే సంగీతం శ్రావ్యంగా వుంటుంది. సంగీత కారులకు స్వరాల కలయిక సరిగా తెలిసి వుంటుంది.

ఈనాటి సంగీత సాధనాలకు పరికరాలకు అనలుపూదికల్పించినవాడు, మొట్టమొదటిగా అటువంటి అభిప్రాయాన్ని ఏర్పరచినవాడు పైథాగరస్ అనే సంగతి తెలియనే తెలియదు. రెండు వందల సంవత్సరాలు గడిచిన తరువాత అరిస్టాటిల్ పైథాగరస్ అతని అనుచరులను గురించి చెబుతూ ఇలా అన్నాడు: "తమకు తాముగా గణిత శాస్త్రం కోసం కృషి చేయడానికి పూనుకొన్న మహాత్ములు వారంతా. ఆ శాస్త్రాన్ని వారు చాలా అభివృద్ధి చేశారు. దానిలో పూర్తిగా మునిగిపోవటం మూలంగా భూమిమీద వున్న వస్తువులకు సంబంధించిన సూత్రాలన్నీ గణితశాస్త్ర సూత్రాలే అని వారు భావించారు

ఈనాటి మన శాస్త్రజ్ఞులంతా యీ విశ్వాన్ని వాస్తవికమయిన గణితశాస్త్ర సూత్రాలుగా నిరూపించాలని ప్రయత్నిస్తున్నారు.

డి. వెంకటరెడ్డి

(బి. కె)

సరికొత్త జనాభా లెక్కలు

ఇరవై నాలుగేండ్ల స్వాతంత్ర్యానికి బహుమతి
ఇరవై అయిదుకోట్ల నిరుద్యోగ సంతతి!
ఐక్యరాజ్య సమితి (వార్షిక) బడ్జెటు కన్న
అమెరికా - వియత్నాం యుద్ధ ఖర్చు (ఐదు రెట్లు) మిన్న!

ప్రతి కోటి రూపాయిలతో లక్షమందిని అంతం
చేయవచ్చునని యాహ్యా (దుర్గాహ్యా) సిద్ధాంతం.

నాలుగులక్షల ఉద్యోగులు మరణించినా
నలభై కోట్లు (ఏడాదికి) మిగిలించనా
అని అంధ ప్రభుత్వపు టంబనా!

— మంగివూడి కృష్ణమూర్తి.

ఉజ్వల ఉదయానికి...

— రవి

సైనిక పెనురక్కసి విలయ నృత్య హేలలోన
బ్రతుకు చెడినవారికి జోహారులు
అన్యాయం దోపిడికి "ఊఁ"కొట్టక
తిరగబడ్డ సింహాలకు జోహారులు
మరఫిరంగి, బయినెట్లకు ఎదురొడ్డే
హృదయాలకు విప్లవ జోహారులు
ఏడుకోట్ల దీనజనుల రక్షణకై
పోరాడే వీరుల కివె జోహారులు
అరివర్గం గుండెల్లో మెరిసే
చురకత్తులకివె జోహారులు
వలసవాద ముష్కర పదఘట్టనలో
పడి నలిగిన వారికి జోహారులు
అనంత గమనంలో మరో మలుపు తిరిగిన
విప్లవాగ్ని కీలలకివె జోహారులు
అగాధ నిధి సరస్సులో వికసించిన
ఉజ్వల ఉదయానికి జోహారులు.

రేడియో ప్రాగ్ (జెకోస్లావేకియా)
ఆఫ్రో - ఆసియా సర్వీసు
★ ఇంగ్లీషులో ప్రతిరోజూ రెండుసార్లు ప్రసారం

1. 13, 16, 19, 21, 493 మీటరు బ్యాండ్లపై ప్రధానంగా తూర్పు ఆఫ్రికా, ఆసియా దేశాల కొరకు గ్రీన్‌విచ్ టైం ప్రకారం సాయంత్రం 3.30 నుండి 4.25 గంటల వరకు.

2. 13, 16, 25, 31, 41, 49 మీటరు బ్యాండ్లపై పశ్చిమ, దక్షిణ ఆఫ్రికా ప్రాంతాలకు గ్రీన్‌విచ్ టైంప్రకారం సాయంత్రం 6.30 నుండి 6.25 గంటలవరకు,

బరోపా ఖండం, దానిచుట్టువట్ల గలవారు దీర్ఘతరంగాల బ్యాండ్లపై స్పష్టంగా వినవచ్చు వార్తలు, అభిప్రాయాలు, సంగీతం తదితర కార్యక్రమాలకు అదనంగా ఈ క్రింది అంశాలు ప్రసారం చేయటం జరుగుతుంది.

సోమవారం :
జెకోస్లావేకియా ప్రస్తావన : మా దేశం గురించి మీకు తెలియజేస్తాం.
సహకార ప్రపంచం శీర్షికలో సహకార పేత్తలకు ఆసక్తిదాయకమైన వార్తలు, ఘటనలు ప్రసారం.

మంగళవారం :
జెకోస్లావేకియా పరిసరాల్లో : ఈ శీర్షిక క్రింద జెకోస్లావేకియా పరిసరాల్లో జరిగే ఆసక్తిదాయకమైన అంశాలను ప్రసారం చేయటం జరుగుతుంది. శ్రోతల నుండి వార్తలు అభిప్రాయాలు అనే శీర్షికలో రేడియో ప్రాగ్ శ్రోతల క్లబ్‌కు దూరంలోనూ, దగ్గరలోనూ గల ప్రాంతాల వార్తలతోసహా ప్రసారం చేస్తాం,

బుధవారం :
జెకోస్లావేకియాలో పని, విశ్రాంతి అనే శీర్షికలో పని గంటలు, విశ్రాంతి సమయాల్లో కార్యకలాపాల గురించి ప్రసారం చేయటం జరుగుతుంది.

గురువారం :
మిసీ - మాగ్జిన్ అనే శీర్షిక క్రింద సంగీతం, సంగ్రహ వార్తలు.

శుక్రవారం :
యువజనుల కార్యక్రమం : ఇందులో మా దేశ యువకులతో మీ దేశ యువజనులకు పరిచయం.

శనివారం :
మొత్తం వారంపై పత్రికల వ్యాఖ్యానాలు:- ఈ శీర్షికక్రింద జెకోస్లావేకియా పత్రికల్లో ఆఫ్రికా, ఆసియాలపై వచ్చిన వార్తల సింహావలోకనం. వారాంతపు సంగీతం,

ఆదివారం :
వారంపై సమీక్ష : ఇందులో ప్రధాన ఘటనల సింహావలోకనం. మెయిల్ బ్యాగ్ : ఇందులో మీపుత్తరాల పరిచయం, ప్రశ్నలకు సమాధానం యివ్వబడుతుంది.
రేడియో ప్రాగ్ రేడియో సర్వీసు ఎల్లప్పుడూ మీ ఉత్తరాలు, అభిప్రాయాలు, ప్రశ్నలు కార్యక్రమాలపై సలహాలు, సంగీతంలో మీ అభిరుచుని స్వీకరించటానికి సిద్ధంగా వుంది. మీ ఉత్తరాలకు ఉత్తరాలద్వారా సమాధానం యివ్వబడుతుంది. సాధ్యమైనన్ని ఉత్తరాలకు రేడియోలోనే సమాధానం యిస్తాం. జెకోస్లావేకియాలోని వివిధ జీవన రంగాలకు సంబంధించిన సాహిత్యం, పత్రికలను మీదు కోరినచో సంతోషంతో పంపగలము.

ఉ